01ATP14F.qxd:01ATP14F.qxd 15/09/22 11:29 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 15 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

హెచ్ఎల్సి కాలువలో ఆటో బోల్తా..ఆరుగురి జల సమాధి

- ముగ్గురి మృతదేహాలు లభ్యం.. ఈదుతూ ఒడ్డుకు చేరిన ఇద్దరు.. ముగ్గురి రక్షణ

హెచ్ఎల్సి కాలువలో ఆటో బోల్తాపడిన ఘటన ప్రమాద దృశ్యాలు

బళ్లారి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

బళ్లారి తాలూకా కొళగల్లు గ్రామం సమీపంలో తుంగభద్ర హెచ్ఎల్సి కాలువపై వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు జలసమాధి కాగా ఇద్దరు దుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలు రక్షించుకోగా ముగ్గురు మహిళలను అక్కడే ఉన్న కొందరు రైతులు రక్షించిన ఘటన జరిగింది. కొళగల్లు గ్రామం నుంచి కూలీ కార్మికులను తీసుకుని ప్యాసింజర్ ఆటో డ్రైవర్ హెచ్ఎల్సి కాలువ గట్టుపై వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఉదయం 8.30 గంటలకు జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఆటోలో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 11 మంది ఆటోలో ప్రయాణించినట్లు తెలిసింది. హెచ్ఎల్సి కాలువ 11వ డిస్ట్రిబ్యూటరీ సమీపంలో ఆటో స్పీడుగా వెళ్లి హెచ్ఎల్సీ కాలువలోకి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రాయిపై ఆటో టైర్ ఎక్కడంతో ఆటో పల్టీ కొట్టి కాలువ నీటిలో మునిగినట్లు, దీంతో ఆటో పడుతున్నప్పుడే ఇద్దరు ఒడ్డుకు దూకి ప్రాణాలు రక్షించుకున్నట్లు, ఇద్దరు డ్రైవర్లు నీటిలో ఈదుకుంటూ వచ్చి ఒడ్డుకు చేరినట్లు తెలిసింది. ప్రమాదంలో జలసమాధి అయిన నింగమ్మ(35), దుర్గామ్మ (35), పుష్పావతి (16) అనే మహిళల మృతదేహాలను పోలీసులు సహాయక బృందంచే వెలికితీశారు. ఆటో డ్రైవర్ భీమ, మహేష్‌లు ముందుగానే ఒడ్డుకు చేరుకుని పరారైనట్లు తెలిసింది. ఘటనా సమాచారం తెలుసుకున్న కొళగల్లు గ్రామస్తులు మృతుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కాలువ వద్దకు చేరుకుని దు:ఖసాగరంలో మునిగిపోయారు. రక్షణ చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం రెండు గంటలపాటు శ్రమించి మునిగిపోయిన ఆటోను క్రేన్ సహాయంతో వెలికి తీశారు. ఘటనలో గాయపడిన ఈరమ్మ, హేమావతి, శిల్పా అనే మహిళలను స్థానిక విమ్స్ ఆసుపత్రిలో చికిత్సకై చేరినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ సైదులు అడావత్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కూలి పని కోసం వెళ్లి మృత్యువాత పడిన మహిళల కుటుంబ సభ్యుల ఆర్థనాధాలతో ఆ ప్రాంతం విషాధ ఛాయలతో నిండిపోవడం స్థానికులను కంట తడిపెట్టింది.

జిల్లా మంత్రి శ్రీరాములు సంతాపం.. ప్రభుత్వంచే రూ.5లక్షలు పరిహారం

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బి.శ్రీరాములు జరిగిన ఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కూలీ పని కోసం వెళ్తున్న వీరంతా ఇటువంటి ఘటనల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం తనకెంతో బాధను కలిగించిందని, మృతుల కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపిన మంత్రి మృతుల కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం చే పరిహారం అందజేస్తామని, తక్షణసాయంగా తన సొంత డబ్బుతో రూ.10వేల చొప్పున అందజేస్తున్నట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

- మధ్యాహ్న భోజనం పరిశీలించిన కలెక్టర్ బసంత్‌కుమార్

ఉపాధ్యాయుగా మారిన కలెక్టర్ బసంత్‌కుమార్

విద్యార్థులతో భోజనం చేస్తున్న కలెక్టర్

నల్లమాడ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త,

పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిచాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. కోడిగ్రుడ్డు, మాంసం అందించాలని సూచించారు. మండలంలోని గోపేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా, విద్యాబోధన ఎలా సాగుతోందంటూ విద్యార్థులతో ఆరా తీశారు. విద్యార్థినీ, విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు చదివించడం, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టడం ద్వార విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించాడు. అనంతరం కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోని సమాజానికి ఉపయోగపడాలని, ప్రస్తుత కాలంలో పోటీ పరీక్షలకు సన్నద్ధత కావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివే బదులు ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడంతో పాటు నవ సమాజ సమాజ స్థాపన కోసం విద్యార్థులు కృషి చేస్తే ప్రగతి పథంలో ప్రయాణించవచ్చన్నారు. సకాలంలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ విద్యార్థిలా తమతో కలిసిపోయి మంచిచేడూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, ఎంఈఓ వేమనారాయణ, పంచాయితీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫయాజ్ సేవలు అభినందనీయం

- ఫయాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల కేంద్రం - ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి, ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల పేదలకు మైనారిటీ నాయకులు ఫయాజ్‌బాషా అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రసాద్ ఆసుపత్రి సమీపంలో ఫయాజ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫయాజ్ బాషా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, రాజకీయ, వర్గాలకు అతీతంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వైద్యసేవలను చేరువ చేయడానికి ఇలాంటి కేంద్రాన్ని ఫయాజ్‌బాషా ఏర్పాటు చేయడం సంతోషించదగిన విషయమని పేర్కొన్నారు. బీడీ కార్మికుల ఇళ్లలోని యువతులకు పెళ్లికానుక, అన్ని వర్గాల పేదలకు వడ్డీలేని రుణాలు వంటి సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహిస్తున్న ఫయాజ్‌బాషా ప్రస్తుతం పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఉచిత రక్త పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రక్త పరీక్ష కేంద్రంలో ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్, రక్త గ్రూపు, బీపీ, హెచ్‌బీ వంటి పరీక్షలు పూర్తిగా ఉచితంగా అందజేస్తామని, ఇతర రక్త పరీక్షల కోసం అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నామని ఫయాజ్ ట్రస్ట్ నిర్వహకులు ఫయాజ్ బాషా పేర్కొన్నారు. సకాలంలో రక్త పరీక్షల ఫలితాలను అందించనున్నామని, పేద, మధ్య తరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో పట్టణ పేదల కోసం మరిన్ని సేవాకార్యక్రమాలను విస్తరించనున్నట్లు ఫయాజ్ పేర్కొన్నారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఫయాజ్ బాషా తన అనుచరులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనదుల రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ యం.ఏ.రంగారడ్డి, కాకర్ల రంగనాథ్, వంగనూరు సూరి, భాన నాగేశ్వర్‌రెడ్డి, గోరా కౌన్సిలర్లు రాఘవేంద్రప్రసాద్, డివి కుమార్, రంగనాథ, గురు శంకర్, పైలా నరసింహా, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

అభాగ్యులను ఆదుకోవడంలో ఘనుడు గోనుగుంట్ల

మృతుడు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న గోనుగుంట్ల

ధర్మవరం టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆర్థులకు ఆర్థిక బరోసా కల్పించి ఆదుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. అన్నదానంతో ఆకలితీర్చడంతో పాటు ఆర్థికసాయంతో అభాగ్యుల ఇక్కట్లను తీర్చడంలో ఆయనకు మించినవారు లేరు. "ఆకాశమంత ప్రేమ ఉంటే సరిపోదు....ఎదుటివారిని అర్థం చేసుకునే కాసింత మనసు ఉండాలి.... సముద్రమంత సంపద ఉంటే కాదు.. సమయానికి చిన్నసాయం చేయగలమంచి గుణం ఉండాలన్నద్ధి ఆర్యుల ఆర్యోక్తి. దీనికి అక్షరాలా నిలువుటద్దం ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ. ఆపద సమయంలో అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న గోనుగుంట్ల మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థిక సాయం చేశారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని శ్రీ సాయి విద్యానికేతన్ యజమాని విజయకుమార్ అప్పులబాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రూ.10వేలు నగదు అందజేసి వారికి ఆర్థిక బరోసా కల్పించారు.కన్నీళ్ళపర్యంతమైన ఆ కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. కేశవనగర్‌కు చెందిన చంద్రశేఖర్ రోడ్డుప్రమాదంలో మరణించిన సంఘటనను తెలుసుకుని ఆకుటుంబాన్ని పరామర్శిం చారు.పూలమాలతో మృతునికి నివాళులు అర్పించి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు.ప్రమాదావశాత్తు చిత్రావతి నదిలోపడి మరణించిన జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకా అంబరీష్ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. జరిగిన దుర్ఘటనపై ఆరా తీసిన గోనుగుంట్ల ఆ కుటుంబానికి తమ ప్రభాధ సానుబూ తిని తెలిపారు. పూలమాలతో అంబరీష్‌కు నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన గోనుగుంట్ల చిన్ననాటి స్నేహితుడు వసంతపురంకు చెందిన నాగేంద్రరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. నాగేంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మిత్రుడు నాగేంద్రరెడ్డితో తనకున్న అనుబంధాన్ని, చిన్ననాటి జ్ఞాపకాలను ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గోనుగుంట్ల ధాతృత్వాన్ని కొనియాడారు. అంతకుము ందు పట్టణంలోని వ్యక్తిగత కార్యాలయంలో ఆయన అనుచరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట పలువురు నాయకులు సుదర్శనరెడ్డి, పామిశెట్టి శివశంకర్, శ్రీనివాసులు, అరవిందరెడ్డి, డిష్ రాజులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

తెదేపాకు ఇవే చివరి ఎన్నికలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

డి.హిరేహాళ్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి ఇక ఇవే చివరి ఎన్నికలని ఆ పార్టీ సముద్రంలో మునుతున్న కాదు కాదు మునిగిన నావలాంటిదని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, అనంత వైకాపా అధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో సర్పంచు సుదర్శనరెడ్డి అధ్యక్షతన జరిగిన సచివాలయం, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ లతో కలిసి నూతన కార్యాలయాలు ప్రారంభించారు. అనంతరం సర్పంచు ఆధ్వర్యంలో కార్యాల యాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. తెదేపాను ఆ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఎన్నికల్లో పనిచేయరని, పార్టీకి దూరంగా ఉంటారని, గతంలో తెదేపా పాలనలో నీరు-చెట్టు, ఇసుక దందా వివిధ రకాల పద్దతుల్లో అక్రమాలకు పాల్పడి దోచుకుని దాచుకున్న జోబుదొంగలు మాత్రమే పార్టీకి మిగులు తారని ఎమ్మెల్యే కాపు జోశ్యం చెప్పారు. జన్మభూమి కమిటీలతో పథకాలు అమ్ముకున్న దౌర్భాగ్యుల పార్టీ తెలగుదేశమని, కాళ్ళకు చెప్పులు గతిలేని వారు నేడు ఖరీదైన కారుల్లో తిరుగుతున్నారని కాపు విమర్శలు గుప్పించిరు. చంద్రబాబు రాష్ట్రానికి పట్టిన శని దరి ద్రమని ఆయన సీఎం అయితే తాగు నీటికి మొహం మొత్తుందని, జగనన్న దయదాక్షిణ్యాలతో చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా దక్కిందని, ఇలాంటి దరిద్రుడి సేవలు మనకవసరంలేదని ఎమ్మెలే ఎద్దేవా చేశారు. ఇక మాజీ మంత్రిగా రాయదుర్గం నియోజకవర్గంలో హై డ్రామాలతో కాలం వెళ్ళ దీస్తున్నారని అన్న క్యాంటిన్ పేరుతో తన తొట్టి గ్యాంగ్‌తో అన్ని డ్రామాలు ఆడుతున్నారని అన్నం పెట్టే ఈయన కరోనా సమయంలో ఎక్కడ వెళ్ళారని కాపు ప్రశ్నించారు. రాష్రంను అన్నివిదాల అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించి సంక్షేమ పథకాలు రద్దు కాకుండా సంరక్షించుకోవాలని కాపు ప్రజలకు తెలిపారు.

మూడు రాజదానులతో ఎంతో అభివృద్ధి...ఎంపీ

మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజదానులతో పాలన వికేంద్రీ కరణతో రాష్ట్రాభివృద్ధికి బంగారు బాటలు వేయాలను కుంటుంటే తెదేపా అలాంటి అభివృద్ధికి అడ్డుపడి కయుక్తులు పన్నడం హేయమైన చర్యని ఎంపీ తలారి రంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఆలోచనలతో సముద్రతీరాన ఉన్న విశాకపట్టణంను రాజదానిని చేడంవల్ల సముద్రతీరాని ఏర్పాటుచేసిన చన్నై, బాంబే లాంటి రాజదానుల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ అన్నారు. అందుకు సహకరించాల్సిన తెదేపా వారు అమరావతి నుండి అరసవల్లి వరకు పాదయాత్ర చేయడం ఎంతవరకు వారికి సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రజలు వారి దుష్ట ఆలోచనలకు తగిన బుద్ధిచెప్పి వచ్చేఎన్నికల్లో జగనన్నను మీఓటుతో ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపి ప్రజలను కోరారు.

చంద్రబాబు ఎంచేశారని ఓటేస్తారు...జెడ్పీ చైర్మెన్

చంద్రబాబునాయుడు తన అయిదేళ్ళ పాలనలో ప్రజలకు, రైతులకు, డ్వాక్రా సంఘాల మహిళలకు ఎంచాశారని, సంక్షేమ పథకాలు ఎవరికి ఇచ్చారని వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని జడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ ప్రశ్నించారు. ఆమె ప్రజలనుద్దేసించి మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటేస్తే జగనన్న ఇస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, మహిళా సంఘాల అభివృద్ధి లాంటి అన్ని సంక్షేమ పథకాలు ఇక ఉండవని మీరు ఆలోచించి అన్నివిదాల మిమ్మలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న జగనన్నను మరోసారి దీవించాలని ఆమె తెలిపారు.

మహాత్మా గాంధీ కల నెరవేరింది... సర్పంచు

మహాత్మా గాంధీ ఆసించిన గ్రామ స్వరాజ్యం సచివాలయాలతో సీఎం జగనన్న నెరవేరుస్తున్నారని సర్పంచు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో రూ.80.50లక్షలతో ఆర్బీకే, సచివాలయం, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ లు నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో సిఎంగా జగనన్న, రాయదుర్గం నియోజకవర్గంలో కాపు రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకుని మరింత అభివృద్ధికి చేదోడు అందించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే కాపు వైకాపా శ్రేణులతో కలసి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వ్యవసాయ శాఖ జేడీ లక్ష్మినారాయణ, రాయదుర్గం నీ.ఐ.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జ్ తహశిల్దారు బసవకుమార్, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు, వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, ఎస్.ఐ.రామకృష్ణారెడి, పీఆర్ డీఈ రాంమోహన్‌రెడ్డి, జేఈ లక్ష్మీనారాయణ, ఏఓ క్రిష్ణకిషోర్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, పరమేశ్వర్, దొణప్ప, మల్లికార్జున, హనుమంతరెడ్డి, వైకాపా శ్రేణులు ఆ పార్టీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, ఎస్టీసెల్ కార్యదర్శి బోజరాజునాయక్, జిల్లా వైకాపా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రహంతుల్లా, సింగాడి జగదీష్, అంజిరెడ్డి, హనుమంతరెడ్డి, చంద్ర, రాళ్ళ తిమ్మారెడ్డి, సురేష్‌యాదవ్, తొండా వెంకటేశులు, నాగయ్య, నల్లబండ్ల వన్నూరప్ప, ఎరిస్వామి, నాగరాజు, సరేష్, గోవిందు, బసవరాజు, ఖాశీంపీరా, మేఘనాథరెడ్డి, విజయగౌడు, ధర్మేంద్రగౌడు, గంగిరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నారప్ప, కృష్ణమూర్తి, జయరారెడ్డి, గన్నిగౌడు, రవి, తిమ్మనగౌడు, ప్రభాకర్, వార్డు సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖలో ఓ హెచ్ఎం హవా...!

- అతను చెప్పిన వారికే పరీక్షలు, ఓపెన్ స్కూల్, సర్టిఫికెట్ల పరిశీలన విధులు
- విద్యాశాఖ తీరుపై పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాలు అసంతృప్తి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అతను ఒక సాధారణ హైస్కూల్ హెచ్ఎం. కానీ జిల్లా విద్యాశాఖలో అతని హవానే కొనసాగుతోంది. అతని కంటే పరిజ్ఞానం, నిబద్ధత, నిజాయితీ గల హెచ్ఎంలు, ఎంఈవోలు, ఉపాధ్యాయులు చాలా మంది వున్నారు. వారందర్ని కాదని కేవలం ఆ హెచ్ఎం చెప్పిన వారికే జిల్లా విద్యాశాఖ పరీక్షల విధులు, ఓపెన్‌స్కూల్, సర్టిఫికెట్ల పరిశీలన, ఇతర కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇస్తుండటం గమనార్హం. దీంతో పలువురు హెచ్ఎంలు, పలు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా విద్యాశాఖ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం జిల్లా విద్యాశాఖలో అన్ని రకాల పరీక్షల విధులు, స్పాట్ వాల్యుషన్, ఓపెన్‌స్కూల్ విధులు, డీసీఈబీ, సర్టిఫికెట్ల పరిశీలన, వివిధ విద్యాశాఖ అధికారిక కార్యక్రమాల్లో సీనియార్టీ ప్రకారంగా ఎంఈవోలు, హైస్కూల్ హెచ్ఎంలు, ఇతర ఉపాధ్యాయులను తీసుకోవాల్సి వుంది. కానీ ఓ హెచ్ఎం సంఘంలో కీలక పోస్టులో ఉన్న ఓ హెచ్ఎం గత ఆరు సంవత్సరాలుగా తన వర్గానికి చెందిన హెచ్ఎంలనే పరీక్షలు, డీసీఈబీ, సర్టిఫికెట్ల పరిశీలన, ఓపెన్‌స్కూల్, సైన్స్‌ఫెయిర్, వివిధ విద్యాశాఖ కార్యక్రమాల్లోకి డ్యూటీలు వేయిస్తున్నారు. గత ఆరేళ్లుగా ఇలాంటి విధులకు సంబంధించిన విద్యాశాఖ ఇచ్చిన అన్ని ఉత్తర్వులలో ఆ హెచ్ఎం పేరు ముందు వుంటుంది. అతని కంటే సీనియర్ హెచ్ఎం, ఎంఈవోలు, ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ కేవలం అతని పేరు మాత్రమే ముందు పెడుతుండటం గమనార్హం. అంతే కాకుండా ఆ హెచ్ఎం నాలుగు డివిజన్ల డీవైఈవోలకు సంబంధించిన విద్యాశాఖ అధికారిక వాట్సాఫ్ గ్రూపుల్లో కూడా అతను అడ్మిన్‌గా ఉండటం విశేషం. అంతే కాకుండా ఆ హెచ్ఎం ఇటీవల కాలంలో అనంతపురం డీవైఈవో విధులను కూడా అనధికారికంగా నిర్వర్తించినట్లు ఆ డివిజన్‌లో పనిచేస్తున్న పలువురు హైస్కూల్ హెచ్ఎంలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ఏమైనా వుంటే ఈ హెచ్ఎంతో మాట్లాడాలని ఆ డీవైఈవో సీసీ కూడా తన పరిధిలోని ఇతర హెచ్ఎంలకు ఫోన్‌లో చెప్పడమే ఇందుకు నిదర్శనం. అంతే కాకుండా ప్రస్తుతం డీసీఈబీ సెక్రెటరీగా పనిచేస్తున్న ఓ హైస్కూల్ హెచ్ఎం కంటే ఇద్దరు సీనియర్ హెచ్ఎంలు ఉన్నప్పటికీ ఒకరితో నాట్ విల్లింగ్ ఇప్పించుకొని, మరోకరిని ఏ విధంగా కూడా అడుగుకోకుండా తన వర్గానికి చెందిన హెచ్ఎంనే డీసీఈబీ సెక్రెటరీగా ఆ హెచ్ఎం ఎంపిక చేయించినట్లు పలువురు హెచ్ఎంలు ఆరోపిస్తున్నారు. ఆ హెచ్ఎం తాను పని చేస్తున్న గాండ్లపర్తి హైస్కూల్‌కు సక్రమంగా వెళ్ళకుండా ఎక్కువ రోజులు పరీక్షలు, ఓపెన్‌స్కూల్, డీసీఈబీ, సర్టిఫికెట్ల పరిశీలన, విద్యాశాఖ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటుండటం వలన తాజాగా జరిగిన రేషనలైజేషన్‌లో ఆ స్కూల్ హెచ్ఎం పోస్ట్ రద్దు అయ్యింది. ఓపెన్‌స్కూల్ విభాగంలో అయితే అందుకు అధికారికంగా ఒక కోఆర్డినేటర్ ఉన్నప్పటికీ అతన్ని కాదని ఆ హెచ్ఎం గత ఆరేళ్లుగా అంతా తానే అంటూ వ్యవహరిస్తున్నట్లు పలువురు హెచ్ఎంలు ,పలు ఉపాధ్యాయ సంఘాలు వాపోతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే వుదన్నాయి. అతని కంటే మంచి పరిజ్ఞానం, సీనియార్టీ ఉన్న హెచ్ఎంలు చాలా మంది ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అన్ని కార్యక్రమాలకు అతనిపైనే ఆధారపడటం ఎంత వరకు సమంజసం అని పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా జరిగిన టీచర్స్ డే కార్యక్రమ నిర్వహణ కమిటీలోనూ, మోడల్‌స్కూల్ టీచర్ల సర్టిఫికెట్ల పరిశీలన కమిటీలో కూడా ఆ హెచ్ఎం పేరునే జిల్లా విద్యాశాఖ తన ఉత్తర్వులలో మొదటి పేరు పెట్టడం విశేషం. కనీసం ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ తన వైఖరిని మార్చుకొని విద్యాశాఖ కార్యక్రమాలు, పరీక్షల విధులు, డీసీఈబీ విధుల్లో సీనియార్టీ ప్రకారంగా అందరి హెచ్ఎంలు, ఎంఈవోలు, టీచర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు హెచ్ఎంలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. అయితే జిల్లా విద్యాశాఖ దీనిపై ఏవిధంగా స్పందిస్తుందన్నది వేచి చూడాల్సిందే.

ఇంజనీర్స్‌డే శుభాకాంక్షలు
సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టించి ఇంజనీర్లకు
స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన భారతరత్న
శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి
సందర్భంగా ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు.
పర్యవేక్షక ఇంజనీరు
హంద్రీనీవా సుజల స

02ATP27.qxd:02ATP27.qxd 15/09/22 10:27 PM Page 1

తాగునీరు, విద్యుత్ సమస్యలపై దద్దరిల్లిన సమావేశం..!

- ఉరవకొండ కేంద్రంగా రాయితీ బియ్యం అక్రమ రవాణపై చర్యలకు డిమాండ్
- అధికారులు కాకుండా కార్యాలయాల సిబ్బందే సమావేశంలో కనిపించిన దైన్యం
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏకరవు పెట్టిన వివిధ సమస్యలు

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదాను ప్రశ్నిస్తున్న ఎంపీపీ చందా చంద్రమ్మ ,సమస్యలను చెబుతున్న మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

తాగునీరు. విద్యుత్ సమస్యలపై మండల సర్వసభ్య సమావేశం దద్దరిల్లింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ చందా చంద్రమ్మ అధ్యక్షతన సమావేశం జరుగగా ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, డిప్యూటీ తహశీల్దార్లు టి.గురుప్రసాద్, రమేష్‌బాబు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా రక్షిత మంచి నీటి సరఫరా, విద్యుత్ శాఖలపై చర్చ జరుగగా ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రత్యేక ఆహ్వానితులు ఆయా శాఖల అధికారులను నిలదీశారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వెనుక పైప్‌లైన్ లీకేజీ ఉందని స్వయంగా తాను అధికారులకు ఫోన్‌చేసి చెప్పినా పట్టించుకోలేదని ఎంపీపీచందాచంద్రమ్మ అసహనం వ్యక్తం చేశారు. వెలిగొండ గ్రామానికి కొత్త పైప్‌లైన్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని వైస్ ఎంపీపీ యం.నరసింహులు ప్రశ్నించారు. ఉరవకొండ పట్టణంలో వార్డు సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓతో కలిపి ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్‌చేసి ఏ కాలనీకు ఎప్పుడు నీటిని విడుదల చేసేది ముందే తెలియజేస్తామని చెప్పి దాదాపు నెలరోజులు గడుస్తున్నా ఎందుకు చేయలేదని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత ప్రశ్నించారు. పట్టణంలో 15 రోజులకు ఒకసారి రంగుమారిన నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్ వాపోయారు. ఉదిరిపికొండ నుండి పైప్‌లైన్ ఏర్పాటు పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు.ఎప్పుడు వర్షం వచ్చినా సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన రా వాటర్ పంప్‌హౌస్ నింబగల్లువద్ద నీట మునిగి నీటి పంపింగ్‌కు అంతరాయం ఏర్పడుతోందని పంప్‌హౌస్ చుట్టూ ప్రహరీగోడ నిర్మించి మోటార్ల బెడ్డింగ్ ఎత్తు పెంచాలని ప్రత్యేక ఆహ్వానితుడు యం.బసవరాజు సూచించారు. నింబగల్లు గ్రామంలో పైప్‌లైన్ డ్యామేజ్ అయిందని మరమ్మతులు చేయాలని కోరినా పట్టించుకోలేదని ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు ప్రశ్నించారు. విద్యుత్ శాఖ సమీక్షలో సమావేశానికి ఏఈ, డీఈఈ హాజరు కాకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తంచేశారు. తాము పదేపదే సమస్యలు చెబుతున్నా అవి పరిష్కారమే కావడంలేదని పలువురు వాపోయారు. వ్యాసాపురంలో విద్యుత్ స్తంభాలు నాటి వైర్లు లాగలేదని సర్పంచ్ సీతారాములు సమావేశం దృష్టికి తెచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థపై చర్చలో ఇంటింటికీ రేషన్ పంపిణీ జరుగకపోగా గ్రామంలో ఒక్కోసారి ఒక్కోచోట వాహనం ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని కౌంటుల్-2 ఎంపీటీసీ దేవరాజ్ వాపోయారు. వాహనాల ద్వారా గ్రామంలో రెండు రోజులు మాత్రమే రేషన్ సరుకుల పంపిణీ జరుగుతోందని దీనివల్ల అనేక మంది సరుకులు తీసుకోలేకపోతున్నారని నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉరవకొండ కేంద్రంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న రాయితీ బియ్యం అక్రమ రవాణ అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అనేక శాఖల అధికారులు రావడంలేదని అది ప్రభుత్వ కార్యక్రమమని గుర్తుంచుకొని అందరూ తప్పక హాజరు కావాలని సూచించారు. మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల లక్ష్యం నెరవేరడంలేదని అవి అలంకార ప్రాయంగా మారుతున్నాయని వాపోయారు. కాగా సీపీఐ ఎంపీటీసీ వన్నూరుసాబ్ మండల పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు ఉరవకొండలో పెండింగ్‌లోవున్న ఇంటిపట్టాలు వెంటనే ఇవ్వాలని, స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి, ఏపీఓ శ్యామల, ఎంఈఓ ఈశ్వరప్ప, వైకేపీ ఏపీఎం శివయ్య, హౌసింగ్ ఏఈలు శ్రీనివాసులు, గోవర్ధన్, వివిధ శాఖల సిబ్బంది, ప్రత్యేక ఆహ్వానితులు పీఏసీఎస్ అధ్యక్షులు వడ్ల షేక్షావలి, బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవాలయం ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష పండ్ల మొక్కల పంపిణీకి శ్రీకారం

రైతులకు మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : సేట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో హ్యాండ్స్ స్వచ్ఛంధ సంస్థ సహకారంతో బుధవారం గుత్తిలో లక్ష పండ్ల మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టారు. గుత్తి, పామిడి, గుంతకల్లు, వజ్రకరూరు మండలాల్లో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఈ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు పేర్కొన్నారు. మొక్కలు నాటిన తరువాత నిబంధనల మేరకు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా భూమి సారవత్వపు పరీక్షలను ప్రతి రైతు చేయించుకుని తద్వారా భూసారాన్ని అంచనావేయాలని ఆయన సూచించారు. దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 200 మంది రైతుల పర్యవేక్షణలో పండ్ల మొక్కల పంపణీ కార్యక్రమాన్ని చేపట్టారు. హెక్టారుకు 500 మొక్కల చొప్పున 5 అంచల పద్ధతిలో మొక్కలను పంపిణీ చేయనున్నామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి మిత్రబింద, మాధవి, హ్యాండ్స్ సంస్థ సిఇఒ నారాయణస్వామి, సేట్రీస్ సంస్థ మేనేజర్ నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ పీరావలి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

-స్టీరింగ్ కమిటీ టీం లీడర్ చంద్రప్ప
-నందవరంలో గురుపీఠం ఏర్పాటు

తొగటవీరక్షత్రియుల వంశోద్భవుల సమావేశంలో ప్రసంగిస్తున్న స్టీరింగ్ కమిటీ సభ్యుడు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : తొగటవీరక్షత్రియ వంశోద్భవులు ఐకమత్యంగా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమౌతుందని జిలాద్ల తొగటవీరక్షత్రియుల సేవా సంఘం స్టీరింగ్ కమిటీ టీం లీడర్ చంద్రప్ప పేర్కొన్నారు.బుధవారం స్థానిక శ్రీ చౌడేశ్వరీ దేవాలయంలో స్థానిక అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో వీరాంజనేయప్రసాద్ అధ్యక్షులుగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, అయన నేతృత్వంలో జిల్లాలో కూడా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, కులబాంధవులలో ఐకమత్యం సాధించి అభివృద్ధి కార్యక్రమాలతో మందుకు సాగాలని విజ్ఞప్తి చేసారు. శ్రీ చౌడేశ్వరీదేవి పుణ్యక్షేత్రమైన నందవరంలో గురుపీఠం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు అధ్వర్యంలో లక్షల విలువైన స్థలసేకరణ జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలో కూడా విద్యార్థులకు వసతిగృహాలు, అనాధలకు శరణాలయాలు లాంటి అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు దిశగా అందరు కలసికట్టుగా కదలిరావాలని పిలుపునిచ్చారు. రాజకీయంగానే కాకుండా అర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలంటే విద్యద్వారానే సాధ్యమని సమాజంలో కూడా గుర్తింపు పొందాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదిన జిల్లా కేంద్రంలోని తొగటవీరక్షత్రియ కళ్యాణమండపంలో జరిగే జిల్లా తొగటవీరక్షత్రియ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికల్లో అందరు భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు శంకర్; ఓబలేశు, రాఘవేంద్ర,అంజనేయులు వెంకటేశులు,నాగరాజు తదితరులు ప్రసంగిస్తూ సమాజంలో గుర్తింపు రావాలంటే ఐకమత్యంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తొగటవీరక్షత్రియ వంశోద్భవులుచంద్రశేఖర్, చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు జర్నలిస్టు లింగప్రసాద్, కండే ప్రకాష్‌బాబు, నాగరాజు,అంజనేయులు, అజయ్,భాస్కర్, సాయిప్రసాద్, పురుసోత్తం, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలకు భూమి పూజ

బొళగవ్ప, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :మండల కేంద్రంలో బుధవారం నాడు-నేడు కింద జూనియర్ కళాశాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కళాశాలను ఏర్పాటు చేసేందుకు రెండోవిడతలో రూ. 36,76,000 మంజూరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్షావలి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల జడ్‌పిటిసి మమత, ఎంపిపి పెద్దన్న, సర్పంచు సాలీబాయ్, ఎంఇఓ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల కమిటీ ఏర్పాటు చేసి, మండలంలో చదివే విద్యార్థులకు ఎంతో అవసరం ఉందని, తొందరలోనే కళాశాల భవనాలను ఏర్పాటు చేస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోరంపల్లి గ్రామస్థులు మోహన్‌రెడ్డి, ఎర్రిస్వామి

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని బోరంపల్లి గ్రామం వద్ద శ్రీదేవి బి.ఇడి కళాశాల వద్ద అవు అడ్డం వచ్చి, తప్పించబోయ మోటారుసైకిలుపై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు కిందపడిన సంఘటనలో మోహన్‌రెడ్డి,ఎర్రిస్వామిలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను కళ్యాణదుర్గం ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు.

రాహుల్ పాదయాత్రపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ అభిమానులు

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మిర్ వరకు భారత్‌జోడో అనే నినాదంతో యాత్ర నిర్వహిస్తున్నారని ఇది హర్షించ దగ్గ విషయమన్నారు. రాబోవు రోజుల్లో ఢిల్లీలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్తఉత్సాహం కనబడుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. భారతదేశంలో మోడీ బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం ఉన్న ప్రభుత్వాలను రాష్ట్రాల్లో పడగొట్టి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం, దానికి తోడు నిత్యావసర సరుకులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ భారీగా పెంచడం అంబానీ, అదానిలకు జేబులు నింపడానికే భారత ప్రదాని అయ్యారని దేశ ప్రజలను అష్టకష్టాలకు నెట్టి వేసి ప్రపంచ దేశాల్లో రూపాయి విలువను పతనం చేసి ప్రపంచ బ్యాంకుల్లో అప్పులు చేసి ప్రజలకు భారంగా మారిన మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీలో గద్దె దించాలని అందు కోసం బిజెపి వ్యతిరేక పార్టీలన్నీ ఒక గొడుగు కిందకి రావాలని వారు కోరారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులు

ఎంపీటీసీ మొండి మల్లికార్జున

డి.హిరేహాళ్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త : మండలంలోని చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ఇదేమి సంస్కృతని ఆయన ఓ ప్రకటన ద్వారా ప్రశ్నించారు. బుధవారం సోమలాపురం గ్రామంలో కేంద్రం ఇచ్చిన నిధులతో రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, సచివాలయం నిర్మించిన నూతన భవనాలు ప్రారంభంకు ఎంపీటీసీ అయిన ననున్న కార్యక్రానికి ఆహ్వానించ కుండా అధికారులు, ఎమ్మెల్యే, సర్పంచు ప్రారంభించడం ప్రోటోకాల్‌ను ఉల్లంగించారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో తెలుగు దేశం పాలనలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రతి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించారని ఇప్పుడు ఎమ్మెల్యే కాపుకు అంతమాత్రం తెలియదా అని ఆయన అన్నారు. ప్రజలు ఎన్నుకున్న నాకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఈ ప్రభుత్వ పాలనలో సామాన్యుల పరిస్థి ఏంటో ఆలోచించాలని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే పంటనష్టం మంజూరుకాని రైతులకు సీఎం, ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే పంటనష్ట పరిహారం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇళ్ళ స్థలాలు మంజూరు చేయించండి

ఎమ్మెల్యే కాపుకు వినతి పత్రం ఇస్తున్న గట్టెప్ప

డి.హిరేహాళ్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త : మండలంలోని సోమలాపురం గ్రామంలో ఎస్సీలకు ఆర్డీటీ సంస్థ పక్కాళ్ళు మంజూరు చేస్తున్నందున ఇళ్ళ స్థలాలు మంజూరు చేయించాలని ఎస్సీ కాలనీకి చెందిన గట్టెప్ప ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. బుధవారం గ్రామంలో జరిగిన నూతనభవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంకు హాజరైన ఎమ్మెల్యేకు ఆయన ఈవినతిపత్రం అందించారు. 35 మందిదాకా అర్హులున్నారని వారందరికి ఆర్డీటీ సంస్థ ఇళ్ళు మంజూరు చేస్తుందని త్వరగా స్థలాలు మంజూరు చేయించి ఇళ్ళ పటట్టాలు మంజూరు చేయించాలని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు.

డ్రిప్ సీడర్‌తో వరి సాగు పరిశీలన

వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యయసాయ అధికారి బి.చంద్రానాయక్

కణేకల్లు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రా నాయక్ కణేకల్లు గ్రామంలోని ప్రహల్లాద అనే రైతు సాగు చేస్తున్న వరి సాగును బుధవారం డ్రిప్ సీడర్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రిప్ సీడర్‌తో సాగు చేయడం ద్వారా కూలీల ఖర్చు, విత్తన మోతాదు ఖర్చు తగ్తుతుయన్నారు. ఒక ఎకరాకు 5వేల నుంచి 6వేలు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా మొక్కలు వరుస క్రమంలో పెంచడం వల్ల మొక్కలకు గాలి, వెలుతురు బాగా ఆడటం వల్ల చీడ, పీడలు తగ్గి ఖర్చు తగ్గుతుంది. ఈ పరిస్థితి ద్వారా చేసిన సాగులో వరి కంకులు పూర్తిగా పాలు పోసుకుని తాలు గింజలు లేకుండా ఉన్న దిగుబడి సాదించవచ్చన్నారు అలాగే జిల్లా వ్యయసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిఎం కిసాన్, ఈ క్రాప్ బుకింగ్‌కు సంబంధించిన ఈకెవైసి బాధ్యత రైతులది కూడా ఉందని విజ్ఞప్తి చేశారు. ఇకెవైసి చేయించుకోని రైతులకు ప్రభుత్వ పథకాలు అయిన పిఎం కిసాన్, ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి వంటివి వర్తించవని తెలియజేశారు.

వైసీపీ నాయకుల అరాచకాలపై పోరాటాలు చేద్దాం

- కొడాలినాని ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు
- టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు

కంబదూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : వైసీపీ ప్రభుత్వం రాష్ట్రప్రజలపట్ల తెలుగు దేశం పార్టీ అరాచకాలపట్ల నిరంతరం చేస్తున్న వాటిపై వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాటం చేస్తున్నామని టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు అన్నారు. బుధవారం కంబదూరు మండల కేంద్రంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్ నిర్వహణలో భాగంగాస్థానిక చెక్‌పోస్టు నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు టీడీపీ నాయకులు, వైకాపా చేస్తున్న ఆగడాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచకాలు శృతిమించి పోతున్నాయని, పేదవాడికి అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌ను కూడా కుప్పంలో ధ్వంసం చేశారన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక ప్రజలు తేదేపా కార్యకర్తల సహకారంతో తమ కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కొడాలి నాని మంత్రిపదవి కోసం మహిళలు అన్న గౌరవం లేకుండా బరితెగించి మాట్లాడుతున్నారని, నిన్ను రాష్ట్రం నుంచి తరిమితరిమి కొడతామని, ఇక నుంచైనా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబుపైన, నారా లోకేష్‌పైన ఎందుకు కౌంటర్ అటాక్ చేయలేదని మంత్రి వర్గ సమావేశంలో కొంత మంది మంత్రులను ఉద్దేశించి మాట్లాడారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ ఎన్నికలకు మునుపు ఎన్నో హామీలు ఇచ్చి కూడా ఇంత వరకు నెరవేర్చ లేదని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీరు ఇస్తామని ఆ చెరువుల కాలువలకు పూడిక కూడా తీయలేదన్నారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల టీడీపీ నాయకులు సురేంద్ర, శివ, డాబా నాగరాజు, సురేష్, మల్లారెడ్డి, హనుమంతు, రాము, చంద్రప్ప తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపై విధ్యార్థులకు అవగాహన

గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు తెలుపుతున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త, : గ్యాస్ వినియోగంపై ప్రతిఒక్కరూ అవగాహన కల్గివుండాలన్న ఉద్దేశంతో మండలకేంద్రంలోని శ్రీ సిద్దలింగేశ్వర ఇండెన్‌గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు మండల కేంద్రంలోని బాలయోగి గురుకులంలో విధ్యార్థినులకు గ్యాస్‌వినియోగం గ్యాస్‌లీక్‌తో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదాన బారిన పడకుండా చేయాల్సిన జాగ్రలపై విధ్యార్థులతో డెమో చేయించి చూపించారు.నేటి బారురే రేపటి పౌరులు బావితరాలలో ప్రమాదాలను అరికట్టడంతో తమనుతాము రక్షించుకొనే పద్ధతిని ప్రతిఒక్కరూ నేర్చుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ప్రోపేటర్ యూ లోకేష్ తెలిపారు.ప్రిన్సిపాల్ పుష్పావతమ్మ విధ్యార్థులతో కలిసి అవగాహన కల్పించారు.

ఘనంగా హిందీభాషా దినోత్సవం

చిలమత్తూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని టేకులోడు పాఠశాలలో బుధవారం హిందీభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. హిందీభాష గొప్పదనం గురించి ప్రిన్సిపాల్ మహదేవన్ వివరించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో హిందీబోధనా సిబ్బంది భార్గవి, రమాదేవి, కళాశాల సిబ్బంది రమణారెడ్డి, పిఎంసి ఛైర్మన్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో మోపిడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

-బి.భవానిను అభినందించిన హెచ్ఎం, ఫిజికల్ డైరెక్టర్

క్రీడాకారిణి బి.భవానితో ప్రధానోపాధ్యాయుడు శేషగిరి, పీడీ ప్రభాకర్

ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థిని బి.భవాని మంచి ప్రతిభ కనబర్చిందని మండల పరిధిలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషగిరి, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. బుధవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 12 వరకు పశ్చిమ గోదావరి జిల్లా దుమ్మేరులో జరిగిన బాలికల అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో అనంతపురం జిల్లా జట్టు నుండి ప్రతినిద్యం వహించిన బి.భవాని జట్టుకు విజయం అందించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. భవాని సెపక్‌తక్రాతోపాటు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలతోపాటు చదువులో కూడా రాణిస్తోందని కొనియాడుతూ విద్యార్థినిను అభినందించారు.

శ్రీ లక్ష్మీనరసింహుని హుండీల ఆదాయం రూ. 24.71 లక్షలు

-రెండో రోజు హుండీల లెక్కింపు ద్వారా రూ.3.93 లక్షల ఆదాయం

రెండో రోజు హుండీ లెక్కిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహుని హుండీ ఆదాయం 24,71,907 రూపాయలు సమకూరింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్‌ల ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బి.అక్కిరెడ్డి పర్యవేక్షణలో హుండీల లెక్కింపు రెండు రోజులపాటు కొనసాగింది. తొలిరోజు హుండీల లెక్కింపులో 20,78,635 రూపాయలు సమకూరగా రెండో రోజు లెక్కింపు ద్వారా అన్నదానం హుండీతో కలిపి 3,93,272 రూపాయలు సమకూరింది. గత మే 27వ తేదీ నుండి ఇప్పటివరకు స్వామివారికి 109 రోజులుకగాను భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలు లెక్కించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యుడు కె.నీలప్ప, ఎక్స్ అఫిషియో సభ్యుడు బాలాజీచార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని బలికొన్న విషజ్వరం

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : పట్టణంలోని 4వవార్డు పులేరు రోడ్డులో నివాసం వుండే డ్రైవర్ శ్రీనివాసులు, మంజుల దంపతుల మూడవకుమారుడు వంశీసాయి(8) విషజ్వరం బారిన పడి ఆ కుటుంబానికి చెందిన ఒకే ఒక కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు వంశీసాయి 2వ తరగతి చదువుతున్నాడు. గత ఐదు రోజుల క్రితం జ్వరం బారినపడ్డాడు. దీంతో తల్లిదండ్రులు గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం రెఫర్ చేశారు. అక్కడ కూడా విషమంగా వుండడంతో అనంతపురం తరలించామని జ్వరం ఎక్కువకావడం విషమంగా మారడంతో పాటు చికిత్స పొందుతూ బుధవారం ఉదయం అనంతపురంలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుని తండ్రి శ్రీనివాసులుకు ఇంటర్ చదువుతున్న లావణ్య, 5వ తరగతి చదువుతున్న మానస ఇద్దరు కుమార్తెలు కాగా కుటుంబానికి ఒకే ఒక కుమారుడు వంశీసాయి పుట్టడం ఆ కుటుంబాన్ని ఆనందాన్ని కలిగించినప్పటికి పుట్టిన 8 ఏళ్లలోపు మృత్యువాతపడడంతో శోకసముద్రంలో మునిగిపోయారు.

శనివారం పాలసముద్రం చేపలచెరువు వేలం

గోరంట్ల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త : మండలంలోని పాలసముద్రం చేపలచెరువును శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచు గంగప్ప తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా ఆరోజు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి శనివారం ఉదయం 10 గంటలకు అధికారుల సమక్షంలో నిర్వహించబోయే వేలంలో పాల్గొనవచ్చన్నారు. వేలందక్కించుకున్న పాటదారుడు 24 గం

03ATP14.qxd:03ATP14.qxd 15/09/22 11:30 PM Page 1

కందుల రమేష్ చౌదరి రచించిన అమరావతి, వివాదాలు-పుస్తవాలు పుస్తకాన్ని బహిష్కరించండి - కెవి.రమణ

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

శివరామకృష్ణన్ కమిఈ చేసిన రాష్ట్ర పరిశీలన చారిత్రక పరిశీలన కాదని, అది యాంత్రిక పరిశీలన మాత్రమే అని తాను రాసిన అమరావతి వివాదాలు -వాస్తవాలు అనే పుస్తకంలో కందుల రమేష్ చౌదరి చెప్పడం మూర్ఖత్వం, తద్వారా ఇతను ఒక వర్గ పక్షపాతి అని చెప్పకనే చెప్పుకున్నాడు. కందుల రమేష్ తనకున్న సాంకేతతిక, చారిత్రక, నేపథ్యమేమిటో మొదట తన పుస్తకం ద్వారా ప్రపంచానికి తెలియజేసి, ఆ తర్వాత శివరామకృష్ణన్ లాంటి చరిత్ర కారుల గురించి మాట్లాడితే భాగుంటుందని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.. కృష్ణానదికి దక్షిణ ముఖంగా గుంటూరులో రాజధాని పెట్టాలని 1953లోనే జస్టిస్ కెఎస్ వాంచూ సిఫార్సు చేసినట్లు తన గ్రంథంలో చెప్పుకున్నాడు. వాంఛూ కేవలం సివిల్ సర్వెంట్ మాత్రమే. అంతేకాకుండా 1953 నాటి పరిస్థితులు, నేటి పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా మసిపూసి మారేడు కాయ చేయడానికి ఈ పుస్తకం ద్వారా ప్రయత్నించారు. అదే నిజమైతే 1953 తర్వాత కర్నూలు రాజధానిని ఎలా చేశారు..? ఆ తర్వాత హైదరాబాద్ రాజధానిగా ఎలా అయిందో దాని ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఏ ప్రాంతం వారు ఎంత నష్టపోయారో ఎందుకు వివరించలేదు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ఏ ప్రాంత వాసులు భూములు కోల్పోయి నిరాశ్రయులైనారో కూడా రమేష్ తన రచన ద్వారా ప్రజలకు వివరించాలని కదా అని ప్రశ్నించారు. మహానగరలు నిర్మించడం వల్లనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమని చెప్పుకున్న ఈ పెద్ద మనిషి ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపైన, రాష్ట్రంలో గల మూడు ప్రాంతాలైన రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర స్థితిగతులు ఎందుకు వివరించలేదు..? 14 సంవత్సరాలు సుదీర్ఘంగా రాష్ట్రాన్ని పాలించిన అనుభవం గల చంద్రబాబు అమరావతిని నిర్మించడానికి లక్ష కోట్లు కావాలన్నారు. లక్ష కోట్లు ఒక్క అమరావతికే ఖర్చు చేస్తే మిగిలిన ప్రాంతాల ప్రజల పరిస్థితి ఏమిటి..? లక్ష కోట్లు ఖర్చు చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడు తుందో బాబుగారే తన ఐదు సంవతసర్రుల పాలనలో కాలంలో కేవలం 5వేల కోట్లు ఖర్చు పెట్టిపెట్టాడు. ఆ ప్రకారం 20 సంవత్సరాలు పడుతుంది. 20 సంవత్సరాల తర్వాత అంచ నాలు తారుమారై లక్ష కోట్లు ఏకంగా ఐదు లక్షల కోట్లకు చేరుకు టుంది. ఇవేవీ ఆలోచన చేయ కుండా తగుదునమ్మా అని గ్రుడ్డిగా పుస్తకాలు రాసేసి, ప్రపంచ మేధావిగా, ఐఎఎస్ అధికారిగా కోల్కత్తా మెట్రో పాలిటన్ డెవపల్‌మెంట్ అథారి టీ కార్యదర్శిగా, పట్టణ ప్రణాళిక కార్యద ర్శిగా, 1985లోనే కేంద్ర గంగా అథారిటీ మొదటి డైరెక్టర్‌గా, కేంద్ర ప్రభుత్వ ంలో అనేక స్తాయిల్లో ఉన్నత పదవులు నిర్వహించిన శివరామకృష్ణన్ లాంటి వారిని తప్పు పట్టడం అంటే ఇందులో కుట్ర కోణం లేదా..? ఇది మిడిమిడి జ్ఞానం కాదా..? ఆకాశం మీద ఉమ్మినట్లు కాదా..? శివరామకృష్ణన్ తమ సిఫార్సులు రమేష్ లాగా ఇంట్లో కూర్చుని రాసిన పుస్తకం కాదు. రాష్ట్రం నలుమూలల జల్లెడబట్టి, అన్ని వర్గా ల ప్రజల ఆలోచనలను తీసుకుని అన్ని ప్రాంతాల నైసర్గిక పరిస్థితులను పరిశీ లించి, తయారు చేసిన సమగ్ర నివేదిక అని పేర్కొన్నారు. సత్వరమే జరగ బోయే అసెంబ్లీ సమావేశాల్లోనే మూడు రాజధానుల బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదించాలి. లేకుంటే ప్రస్తుతం ఉన్న జగన్ ప్రభుత్వాన్ని కూడా అనుమా నించవలసి వస్తుంది. దాని కోసం అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

కెవి.రమణ

విద్యార్థుల సమస్యలు పట్టని ఎస్కేయూ వార్డెన్‌ను తొలగించాలి

ఎస్కేయూ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయంలో విద్యార్థులు భోజన సదుపాయం సరిగా లేవని, హాస్టళ్లలో మరుగుదొడ్లు సరిగా లేవని బుధవారం ఆందోళనకు దిగారు. విద్యార్థులకు మెస్ బిల్లులు వేలకు వేలు వస్తున్నప్పటికీ నీళ్ల సాంబారు, చాలిచాలని కూరగాయలతో తగిన భోజన సౌకర్యాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లే దని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బాలురు, బాలికల వసతి గృహాల్లో విషజ్వరాలు విజృంబిస్తున్నా సమయంలో దోమల బెడద ఎక్కువగా ఉండడం, కుళాయిల్లో పాచి పట్టిన నీరు వస్తున్నప్పటికీ అధి కారులు ఎటువంటి చర్య తీసుకోకపోవడంతో వసతి గృ హాల్లోని విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. అదే విధంగా ఎస్కేయూ లోని కృష్ణ బ్లాక్ వద్ద డ్రైనేజీ పొంగి పొర్లుతున్నప్పటికీ వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు పట్టిం చు కోవటం లేదని విద్యార్థులు మొర పెట్టుకున్నారు. కావున దీనిపై ఉన్నత అధికారులు త్వరితగతిన స్పందించి అన్ని వసతి గృహాల్లో, చుట్టు పక్కల పరిసరాలను దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలనేసి విద్యార్థులు కోరారు.

నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

శ్రీ చైతన్య పాఠశాలలో హిందీ దివస్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం పట్టణం బస్టాండ్ సమీపంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం సుబ్బారెడ్డి హాజరై ప్రసంగించారు. మనం హిందీ భా షా దినోత్సవంను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న జరుపుకు టున్నామని, దానికి కారణం భార త జాతీయోద్య మంలో అఖల భారతాన్ని జాగృతం చేసి, ఏకధాటిపై నడిపేందుకు హింధీ భాష ఆనాడు దోహద పడినందుకు జాతిపిత మహాత్మాగాంధీ స్పూర్తితో 1949 సెప్టెంబర్ 14న మన రాజ్యాం గంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వం అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి మనం ప్రతి సంవ త్సరం జరుపుకుటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ పాల్గొని పిల్లల చేత నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపజేశారు.

హిందీ దివాస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను పరిశీలించిన ఎస్పీ

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి దశలో ఉన్న ని ర్మాణపు పనులను జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి పరిశీలించారు. స్థానిక డిటిసిలో నిర్వహిస్తున్న పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. ప్రీ ప్రైమరీ విద్య ఎలా కొనసాగుతోంది. విద్యార్థుల హాజరు, అభ్యాసంపై సమీక్షించారు. సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ ఎక్స్ పన్సన్ పనులను, మహిళా బ్యారెక్‌ను పరిశీలించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

ఓపెన్‌స్కూల్ పరీక్షల రీ-కౌంటింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి, ఇంటర్మీడియట్ (సప్లిమెంటరీ) ఆగస్టు-2022లో జరిగిన సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈనెల పదవ తేదీ విడుదల అయినట్లు డీఈవో కె.శామ్యూల్, ఏసి శ్రీనివాసరావు, ఓపెన్‌స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ ఓబుళరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల ఫలితాలకు సంబంధించి అభ్యర్థులు రీ-కౌంటింగ్, రీ వెరిఫికేషన్ జవాబు పత్రం జిరాక్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జవాబు పత్రం పదవ తరగతికి ఫీజు రూ.200లు (ఒక సబ్జెక్టు)కు, రీ వెరిఫికేషన్ (జవాబు పత్రము జిరాక్స్ కోసం) ఫీజు రూ.1000లు (ఒక సబ్జెక్టు)కు చెల్లించాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ జాబితు పత్రం రీ కౌంటింగ్ కోసం ఒక సబ్జెక్టుకు ఫీజు రూ.200లు, రీ వెరిఫికేషన్ (జవాబు పత్రము జిరాక్స్ కోసం) ఒక సబ్జెక్టుకు ఫీజు రూ.1000లు ఈనెల 12వ తేదీ నుండి 21వ తేదీ లోపు ఫీజును మీసేవ-ఏపి ఆన్‌లైన్ కేంద్రాల్లో చెల్లించాలన్నారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి - ఎంపిపి సునీత

బుక్కరాయసముద్రం, సెప్టెం బర్ 14 ప్రభాతవార్త

గ్రామ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వివిద సమస్యలపై సచివాలయా నికి వస్తున్న వారి సమస్యలను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపిపి సునీత అన్నారు.బుదవారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని అనంతసాగర్‌కాలనిలోని సచివాలయం -3 ని ఆకస్మికంగ తనిఖీ చేశారు.ఈ తనికిలో పలురికార్డులను పరిశీలించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి చర్చించారు.ఇంతవరకు సచివాలయం పరిదిలో సంక్షేమ పథకాలు పొందిన జాబితాలను పరిశీలించారు.సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలన్నారు.సచివాలయం సిబ్బంది ప్రజల సమస్యల దృష్టి పెట్టాలన్నారు. ప్రజలను సచివాలయం చుట్టూ తిప్పుకోరాదన్నారు. అనంతరం కెవిఎస్ నగర్‌కు చెందిన క్యాన్సర్ పేషెంట్ లలితమ్మను పరామర్శించి ఆమే పెన్షన్ గురించి సచివాలయం సిబ్బందితో చర్చించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు బుల్లే నారాయణస్వామి, ఎంపిటిసీ సుజాత సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

సచివాలయం రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిపి సునీత

శ్రీ చైతన్యలో హిందీ దివస్ కార్యక్రమం వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైదన్య సిఅండ్ఎం బ్యాచ్ డే స్కాలర్ క్యాంపస్‌లో హిందీ దివస్ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి హిందీ భాష గొప్పదనం గురించి విద్యార్థులకు తమ అమూల్యమైన సందే శాన్ని ఇచ్చారు. హిందీ దివస్ కార్యక్రమంలో విద్యార్థులు, కవులు, కవయిత్రుల వేషధారణ, నృత్య కవిత రచన,పాటల పోటీలలో చురుకుగా పాల్గొని బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, అకాడమిక్ కోఆర్డినేటర్స్ రాధాకృష్ణనాయుడు, తిరుమలేష్‌రెడ్డి, డీన్‌లు శ్రీని వాస్‌రెడ్డి, సిరాజుద్దీన్, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎడిఎ

నార్పల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని బి.పప్పూరు రైతు భరోసా కేంద్రాన్ని తాడిపత్రి ఎడిఎ చెంగలరాయుడు బుధవారం తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో పంట నమోదుపై నిర్వహించిన గ్రామసభలో పాల్గొని పంట నమో దు జాబితాను రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు. జాబితాలో ఏమైనా తప్పులు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని ఆయన తె లియచేశారు. అలాగే రైతు భరో సా కేంద్రంలో ఎరువులు అందుబాటులో వుంచాలని ఉద్యాన సహాయకురాలు సాయిలీలను ఆదేశించారు. నార్పలలో వర్షాలకు దెబ్బతిన్న వెంకటనారాయణరెడ్డి అనే రైతుకు చెందిన అనప పంటను పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రా మ వ్యవసాయ ఉద్యాన సహాయకులతో సమీక్షా సమా వేశాన్ని నిర్వ హించి పంట నమోదు ఈ నెల 25వతేదీలోపు, అలాగే పిఎం కిసాన్‌కు ఈకెవైసి 18లోపు పూర్తి చేయాలని ఎడిఎ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసా యాధికారి ముస్తఫా, ఎఇఒ శైలజ, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ చెంగలరాయుడు

ఎల్ఎం.ఉమా మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మొట్టమొదటి సారిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ల ఫోరం అధ్యక్షురాలు అయిన సందర్భంగా యల్ఎం ఉమామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఈ సమావేశంలో చీఫ్‌సెక్రెటరీ రాజశేఖర్, ఏపిజిపి శేషగిరి రావు, డైరెక్టర్‌ప్రసన్న, అన్ని జిల్లాల చైర్మన్‌లు, సెక్రెటరీలు పాల్గొని వివిధ సమస్యలపైన చర్చించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన తరువాత మంత్రితో చర్చించి ఈ సమావేవం ఏర్పాటు చేయడం జరిగింది.

అక్రమ కేసులకు బయపడేది లేదు : టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కురుబ కులానికి చెందిన వ్యక్తితో భయపెట్టి సోషల్ మీడియాలో పోస్టు పెట్టాను అని ఎలాంటి ఆధారాలు లేకున్నా నాపై ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో అక్రమంగా కేసు పెట్టించడం జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బండి పరుశురామ్ పేర్కొన్నారు. ముఖ్యంగా కురుబ కులానికి చెందిన బండి పరుశురామ్ అను నాపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేనప్పటికీ రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో కురుబ కులస్తులపై దాడులు, అక్రమ కేసులు, రౌడీ షీట్‌లు పెట్టిస్తే బయపడేది లేదన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగు దేశం జండాను ఎగరవేయడానికి కురుబ కులస్తులు సిద్ధంగా ఉన్నారని కురుబ కులస్తులు ఓట్లతో గెలచి కురుబలపై దౌర్జన్యం చ ఏయడం మంచిది కాదని నీవు లాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టినా నిన్ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని హెచ్చరించారు.

వాహనముల బహిరంగ వేలం

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్,ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన 15 వాహనాలను (11 ద్విచక్ర వాహనాలు, 2 కార్స్, 2 టాటా సుమోలు) ఈనెల 16న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అనంతపుంర ఆధ్వర్యంలో అనంతపురం సెబ్ స్టేషన్ ఆవరణములో బహిరంగ వేలం వేయబడునని ఇన్స్‌పెక్టర్ ఆర్.రవిచంద్ర ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తిగల వారు రూ.3వేలు ధరావత్తు రుసుమును చెల్లించి వేలంపాటలో పాల్గొన వచ్చని తెలియజేశారు.

ఏఎస్‌డబ్ల్యూవోలతో డీడీ సమావేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వై.విశ్వమోహన్‌రెడ్డి బుధవారం తన ఛాంబర్‌లో ఏఎస్‌డబ్ల్యూవోలతో సమావేశం నిర్వహించారు. పివోఏ కేసు బాధితుల వివరాలను సేకరించాలన్నారు. జేవీడీ, స్కాలర్‌షిప్స్, అడ్మిషన్లు, తదితర విషయాలపై చర్చించి ఏఎస్‌డ బ్ల్యూవోలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. 50 లోపు అడ్మిషన్లు ఉన్న హాస్టల్స్‌లో అడ్మిషన్లను పెంచుకోవడానికి మరో పది రోజులు అవకాశం ఇస్తున్నామని, అప్పటికి అడ్మిషన్లు తక్కువ ఉన్న వార్డెన్లపై చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్, కళ్యాణదుర్గం ఏఎస్‌డ బ్ల్యూవో నరసింహరావు, గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో రాధిక, తాడి పత్రి ఏఎస్‌డ బ్ల్యూవో ఫక్కీరయ్య, కార్యాలయం సూపరింటెండెంట్ అన్వనర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎస్‌డబ్ల్యూవోలతో మాట్లాడుతున్న డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డి

నాడు-నేడు రెండో విడత పనులను వెంటనే ప్రారంభించండి

- ఎంఈవోలకు, ఇంజనీర్లకు డీఈవో, ఏపీసీ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో జరుగుతున్న మనబడి నాడు-నేడు రెండో విడత పనులను వెంటనే ప్రారంభించాలని డీఈవో కె.శామ్యూల్, సమగ్రశిక్ష ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్, ఈఈ శివకుమార్ ఎంఈవోలు, ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం నుండి డీఈవో, ఏపీసీ, ఈఈ కలిసి నాడు-నేడు రెండో విడత పనులపై ఎంఈవోలు, ఇంజనీర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లా డు తూ.. .జిల్లా వ్యాప్తంగా 118 స్కూల్స్‌కు రివాలింగ్ ఫండ్ వేస్తే కేవలం 45 స్కూల్స్‌లో మాత్రమే ఖర్చు చేశా రని, మిగిలిన 72 స్కూల్స్‌లో ఖర్చు చేయలేదన్నారు. ఈ 72 స్కూల్స్‌లో కూడా వెంటనే ఖర్చు చేయాల న్నారు. నాడు-నేడు రెండో విడతలో 1089 స్కూల్స్‌లో పనులు జరుగుతు న్నాయన్నారు.అందులో 382 స్కూల్స్‌లో కాంపౌండ్ వాల్స్ ఉన్నాయ న్నారు. 119 స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలను అంచనా లు కూడా వేశారన్నారు. మిగిలిన 424 స్కూల్స్‌లో పనుల అంచనాలు కూడా వేయలే దన్నారు. ఈ స్కూల్స్‌లో వెంటనే పనులు ప్రారంభించి ఫీల్డ్ ఇంజనీర్ లాగిన్‌లో అప్రూవల్ చేయించాలన్నారు. 158 స్కూల్స్‌లో కాంపౌండ్ వాల్స్ వున్నాయని, వాటిలో కూడా చిన్న చిన్న పనులు వున్నాయరన్నారు. వాటిని మేజర్-మైనర్ పనులు కింద కూడా చేసుకో వచ్చునన్నారు. అలాగే అన్ని స్కూల్స్‌లో బాల్య వివాహాలను నిరోధించే విధంగా పోస్టర్లను అతికిం చాలన్నారు. ఫిర్యాదు బాక్సులు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న అన్ని మండలాల్లో జేవీకే అథెంటికేషన్‌ను శుక్రవారం సాయంత్రంలోపు పూర్తి చేయించాలన్నారు. సిఆర్‌పిలను స్కూల్స్, విద్యార్థుల ఇళ్లకు పంపించి అథేంటికేషన్ వేయించాలన్నారు. రెండు రోజు ల్లో పూర్తి చేయని సిఆర్ పిలకు జీతం కట్ చేస్తామని, ఒక సారి నోటిస్ ఇచ్చి ఉద్యోగం నుంచి తొలగిస్తామన్నారు. సెప్టెంబర్ నెలకు సంబంధించి సిఆర్ పిలకు జీతం నిలుపుదల చేయాలని డీఈవో, ఏపీసీ ఏఎంవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్రశిక్ష సిఎంవో ఓబుళపతి, ఏఎంవో హరికృష్ణ, ఏఎస్‌వో గురుముని కృష్ణ, డీఈవో ఆఫీస్ ఏఎస్‌వో మారుతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో కె.శామ్యూల్, పక్కన ఏపీసీ కె.తిలక్ విద్యాసాగర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యం అవుతుందని ఎంపిపి సునీత,సర్పంచు పార్వతి అన్నారు. బుదవారం బుక్కరా యసముద్రం పంచాయితీ పరిదిలోని విరు పాక్షేశ్వర నగర్ నందు సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగ వారు మాట్లడుతు దాదాపు 25 సంవత్స రాల క్రితం కాలని ఏర్పాటు చేశా రు. ఇప్పటికి ఎన్నో ప్రభుత్వలు మారాయి.రోడ్డు మాత్రం ఎవ్వరు పట్టిం చుకోలేదు.వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత శింగనమల ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి సహకారంతో సిసిరోడ్డు వేయడం జరుగుతంద్నారు.ప్రజలు మండల కేంద్రానికి రాకుండ గ్రామాల్లోనే వారి సమస్యలు పరిష్కరించుకోనేలా గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకరావడం జరిగిం దన్నారు.ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు మరొప్రక్క అభివృద్ధిని చేసి చూపెగ్గిన గనత ఒక్క జగనన్నకు మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. ఈ సిసి రోడ్డు అనంతపురం పట్టణంలోని గుత్తి రోడ్డు నుండి విరుపాక్షేశ్వర నగర్‌కు వెల్లే ప్రదాన రహదారి అనునిత్యం ప్రజలు తిరుగూతూనే ఉంటారు కాలనివాసులు ఈ దారినుండే పోవాలి వర్షాకాలం చాలా ఇబ్బందులు పడు చున్నారు.సిసి రోడ్డు కు భూమిపూజ చేయడంతో కాలని వాసులు హర్షం వ్యక్తం చేస్తు ఎమ్మెల్యే పద్మావతికి రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిటిసి బుల్లే సుజాత, వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి,బుల్లేరాజ, శేషానందరెడ్డి, కొట్టాలపల్లి రామచంద్రరెడ్డి, మణెమ్మ, రాజారెడ్డి, లచ్చి,పుల్లయ్య,పెద్ద బూసి, చెన్నప్ప, రామిరెడ్డి, రంగయ్య, గోపాల్,కర్ణ, గాయత్రీ, రమణ, శీనా, జయరాం,హరి,రవితోపాటు కాలని వాసులు తదితిరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డుకు భూమి పూజచేస్తున్న ప్రజాప్రతినిధులు

వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకంలో నిబంధనలను సవరించాలి - టిడిపి బిసి సెల్ పార్లమెంట్ సభ్యులు ఆవుల కృష్ణయ్య

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

.రాష్ట్ర ప్రబుత్వం అక్టోబర్ 1వ తేది నుంచి వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకం నకు నూతన వధువరులు నమోదు చేసుకోవాలని నిబంధనలను పెట్టడం సరికాదని టిడిపి బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణ య్యపేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగా అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గారికి వినతిపత్రం అందజేశారు. ఆయనతోపాటు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, అధికార ప్రతినిధి బండి పరుశురాముడు, జిల్లా నాయకులు బ్యాళ్ల నాగేంద్ర, చంద్రాయుడు, దండు కేశవ తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 2019 నుంచి పెళ్లి కానుక అందక ఎన్నో నూతన జంటలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని, ప్రస్తుం వారి ఒత్తిడి మేరకు రాష్ట్రప్రభుత్వం వైఎస్ఆర్ కళ్యాణమస్తు అంటూ ప్రకటిం చడంతో నూతన వధువరులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అంశాన్ని తీసుకెళ్లి న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యం - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టు స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశా ప్) ఆధ్వర్యంలో పల్లె ఉమా మెమో రియల్ క్రికెట్ లీగ్‌ను బుధవారం ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించా రు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

04ATP14.qxd:04ATP14.qxd 15/09/22 11:32 PM Page 1

రాష్ట్రాభివృద్ధికే సీఎం జగన్ మూడు రాజధానుల నిర్ణయం

- రాజకీయ లబ్ది కోసమే టీడీపీ రెచ్చగొట్టే యత్నాలు - ప్రజా మద్దతుతో టీడీపీ కుట్రలను తిప్పి కొడతాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 2వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ నాగమణితో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యలు, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను వివరించి స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసే దిశగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండటం వల్ల అభివృద్ధి అంతా ఒకే ప్రాంతానికి పరిమితమై, రాష్ట్ర విభజ నకు కొందరి స్వార్థం వల్ల దారి తీసిందన్నారు. ముఖ్యమంత్రి భవిష్ యత్తులో అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే అధికార వికేంద్రీకరణతోనే సాధ్యమవు తుం దని భావించారన్నారు. మూడు రాజధా నుల ను తీసుకొచ్చి అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి సాధించాలన్న సంకల ంపతో పనిచేస్తు న్నారన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు రాజకీ య స్వార్థం కోసం తమ ఆర్థిక మూలల బలోపేతం కోసం అమరావతిలో రాజధాని ఉండాలన్న స్వార్థంతో ఆ ప్రాంత ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ప్రజా మద్దతుతో వాటన్నింటిని తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగ ర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయ ర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ఎంపితో కలిసి వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

ప్రతి ఇంటికి కులాయి ద్వారా రక్షిత మంచి నీరు

- సచివాలయ వ్యవస్థ ద్వారా విప్లవాత్మక మార్పులు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : సత్యసాయి జిల్లాలోని ప్రతి ఇంటికి కులాయి ద్వారా రక్షిత మంచి నీరు ఇవ్వడమే జలజీవన్ మిషన్ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో జలజీవన్ మిషన్‌పై ఎంపిడిఓ పోలప్ప అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తు తం 80 శాతం మంది ప్రజలు నీటి ద్వారా వచ్చే వ్యాధులకు గురువు తున్నారన్నారు. పరిశుద్ధమైన నీరు అందంక కీళ్ల నొప్పులు, ఎముకల అరుగుదల వంటి వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ఆర్ఓ ప్లాంట్లలో ఖనిజలవణాలు శుద్ధి చేసిన నిస్సా రమైన మినరల్ వాటర్‌ను ప్రస్తుతం మనం వాడుతున్నామ న్నారు. మినరల్ వాటర్‌కు స్వస్తి చెప్పి భవిష్యత్తులో మన పిల్లలకు సహజ సిద్ధంగా లభించిన నీటిని కాచి చల్లార్చి ఇవ్వాలన్నారు. మార్కెట్‌లో లభించే రిఫైండ్ ఆయిల్ పేరుతో వంట నూనెలు కలుషితం అయ్యాయని వీటిని వాడడం వల్ల ప్రజలు కొత్తకొత్త రోగాల బారినపడుతున్నారు. వీటిని నియం త్రించాలంటే గానుగ ద్వారా లభించే స్వచ్ఛమైన వంట నూనెలను వాడాలని సూచించారు. సచివా లయ సిబ్బంది, అధికారుల సమనవ్వయంతో జలజీ వన్ మిషన్ ద్వారా 2024కు గ్రామాలలోని అన్ని ఇళ్లకు కొలాయి కనెక్షన్ ఇవ్వ డమే లక్ష్యంగా పనిచే యా లన్నారు. 2024 కు 100 శాతం జలజీవన్ మిష న్ గ్రామాలుగా సర్టిఫై అయ్యే లా కృషి చేయాలన్నారు. సచి వాలయ వ్యవస్థ ద్వారా ఆంధ్రప్ర దేశ్ దేశ చరిత్రలో విప్లవాత్మ క మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. సచివా లయ వ్యవస్థ ద్వారా ప్రజ లకు నేరుగా ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ఎక్క డా అవినీతికి చోటు లేకుండా పథకాలను ప్రభుత్వం అంది స్తోందన్నారు. ఈ సమావే శంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, జలజీవన్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ నాగారు జ్జనరెడ్డి, డిఈ ఇక్బాల్, ఎంపిపి పర్వీన్‌షామీర్, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖర్, ఏఈ దీపిక, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

నిబద్ధతతో విధులు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

గుత్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గ్రామ సచివాలయం సిబ్బంది నిబద్ధతతో తమ విధులు నిర్వహించి ప్రభు త్వం అందించే పథకాలు ప్రజల దరికి చేర్చేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ సూచించారు. గుత్తి మండలంలో బుధ వారం కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా అబ్బేదొడ్డి, కొజ్జే పల్లి గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. కొజ్జేపల్లి గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాణ్యమైన వస్తుసామాగ్రి వాడి ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలి ంచారు. ఈ క్రాప్ నమోదు ఎంత వరకు జరిగిం దన్న అంశంపై సిబ్బందితో వాకబ్ చేశారు. తదుపరి మహిళా రైతుకు ఎరువులు పంపిణీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం అబ్బేదొడ్డి గ్రామంలో సచివాలయాన్ని, ఆర్‌బికె కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిం చారు. విద్యార్థులతో భోజన నా ణ్యతను కలెక్టర్ అడిగి తెలు సు కున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర, తహ శీల్దార్ మహబూ బ్‌బాష, ఇఒ ఆర్‌డి రాజీవ్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీ సర్ ముస్తాక్ అహమ్మద్, ఎంఇఒ రవికుమార్, హెచ్ఎం సుంకన్న, గ్రామ సర్పం చులు లావణ్య, లింగమయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతుకు ఎరువులు అందచేస్తున్న కలెక్టర్

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

కదిరి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : పేద విద్యార్థులకు నాణ్య మైన విద్య ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొనా న్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో రూ 85 లక్షలతో నాడు నేడు కింద చేపట్టిన పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు లేనటువంటి సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద విద్యా ర్థులకు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా విదానాల్లో మార్పులు తీసుకువచ్చి ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు కార్పోరేట్ స్థాయి కి దీటు గా అన్ని సౌకర్యా లు కల్పిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరో హించాలని ఎమ్మెల్యే అకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ రామరాజు, కళా శాల సిబ్బంది, జడ్పిటిసి రాధాబాయి, ఎంపిపి అమర్నాథ్‌రె డ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

స్పందన సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి - పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్

పెనుకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే సమస్యలకు సత్వరమే పరి ష్కారంచూపించడమే లక్ష్యం కావాలని పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ ఆదేశిం చారు. సబ్ కలెక్టర్ కార్లాయంలోని భువన విజయ సమావేశమం దిరంలో బుధవారం స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నవీన్, స్పందన రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీను, స ్పందన జిల్లా కోఆర్డినేటర్ హేమంత్, స్పందన రెవెన్యూ కోఆర్డినేటర్ సొందులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. సామాన్య ప్రజల సమస్య ల పరిష్కారం కోసం అహర్నిశలూ శ్రమిస్తూ వారి జీవితాలలో వెలుగును నింపడమే లక్ష్యంగా స్పందన కార్యక్రమం అమలు చేస్తున్నా మన్నారు. స్పందనలో పరిష్కారంలో ఏర్పడుతున్న సందేహాలు నివృ త్తి చేయడం కోసం స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. స ్పందనలో అర్జీ అందించిన అర్జీ దారుడికి సత్వర న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్పందనలో పిటీషన్ పెట్టు కుంటే పరిస్కారం అవుతుందనే నమ్మకం అర్జీ దారుల్లో కలగాలన్నారు. అన ంతరం ఫోటోలు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల న్నారు. స్పందన రాష్ట్ర కోఆర్డినే టర్ శ్రీ ను మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు సత్వరం పరిస్కారం కావడం కోసమే స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. స ్పం దనలో ఫిర్యాదు ఇచ్చిన అర్జీ దారుడికి న్యాయం జరిగేలా చూడా లన్నారు. సరైన పద్ధతిలో స్పందనగ్రీవెన్స్ పరిష్కరించాలనే కాన్సెప్ట్‌తో అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థా యి అధికారులు, సబ్ కలెక్టర్ కార్యాలయపు అధికారులు, డివిజన్‌లోని అం దరూ తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నవీన్

అర్హత కలిగిన రైతులకు ఉచిత బోర్లు

- రైతుల కల నేరవేరుస్తాం - తొలి విడతగా 500 బోర్లు వేయిస్తాం - ఎమ్మెల్యే తోపుదుర్తి

రాప్తాడు, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) తోపుదుర్తి ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో అర్హత కలిగిన రైతుల పొలాల్లో ఉచితంగా 5 వేల బోర్లు వేయించి రైతుల కళ నేరవేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హామి ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాప్తాడు నియోకవర్గంలో తోపుదుర్తి చారిటబుల్ ట్రస్టు ద్వారా దాదాపు 2 వేల బోర్లు వేయించామన్నారు. ఈ కార్యమ్రాని న్ని వైఎస్ఆర్ జళకళగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకోచ్చారన్నా రు. ఈ కార్యక్రమం కింద నియోకవర్గంలో ఉచితంగా రైతులపొలాల్లో 6వం ద బోర్లు వేయించడం జరిగిందన్నారు. ఉచిత బోర్లు వేయించుకోవటానికి రాప్తాడు నియోకవర్గంలో దాదాపు 10.600 మంది రైతులు దరఖాస్తు చేసు కున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాప్తాడు నియోకవర ంలోని రాప్తాడు, కనగా నపల్లి, చెన్నే కొత్తపల్లి, రామగిరి మం డలాలకు సంబందించి ప్రతి మండలంలో 1000 బోర్లు. ఆత్మకూరు, అనంతపు రం రూరల్ మండలాలకు 1000 బోర్లు వేయిస్తామని.. ఇందుకు 10 కోట్ల రూపా యాలు నిధులు ఖర్చు చేయ నున్నట్లు ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

శుద్ధ జలం అందించడమే లక్ష్యంగా శాశ్వత పరిష్కారం

- పూర్తిస్థాయిల్లో ఫిల్టర్ బెడ్‌లలోఇసుక మార్పు - నగర మేయర్ మహ్మద్ వస్నీం

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నగర ప్రజలకు శుద్ధ జలం అందించడమే లక్ష్యంగా శాశ్వత పరిష్కారా నికిచర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా పూర్తిస్థాయిలో ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్పు చేస్తున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొ న్నారు. నగరానికి మంచి నీటిని అందించే ముద్దలాపురం స్టోరేజ్ ట్యాంకును బుధవారం నగర మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కొగటం విజ యభాస్కర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ జరుగు తు న్న ఫిల్టరేషన్ ప్లాంట్లలో శాండ్ మార్పిడి పనులను వారు పరిశీ లించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో నగరానికి సరఫరా అవుతున్న తాగునీరు రంగుమారి వస్తున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వి త పరిష్కారం చేపట్టాలని అర్బ న్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ఆదేశాలతో ఫిల్ట్రేంషన్ ప్లాంట్లలో శాండ్ మార్పి డి చేపడుతున్నట్లు వివరించా రు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి నాగమోహన్, కార్పోరేటర్లు ఇ షాక్, సంపంగి రామాం జినే యులు, టివి. చంద్రమో హన్‌రెడ్డి, నాయకులు గంగాధర్, ర వి, డిఇ. నరసింహులు, ఏ ఈ సాయినాథ్‌బాబు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లిటరేషన్‌ను పరిశీలిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

థ్యాంక్యూ సియం సార్

-సీయంకు రుణ పడి ఉంటాం - సచివాలయల ఎన్ఎంలు సీయం చిత్రపటానికి పాలాభిషేకం

రాప్తాడు, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణ పడి ఉంటామని ఏఎన్ఎంలు పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్లు ఉమాబాయి, శ్రావణి ల ఆధ్వర్యంలో 13 సచివాల యాల ఏఎన్ఎంలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఉద్యోగులకు ప్రజలకు స్వీట్లు పంచి పెట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటేనే ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారమ వుతాయన్నారు. గ్రామాలు,, రాష్ట్రం త్వరగా అభివృద్ధి చెందుతాయనే ముఖ్య ఉద్దేశ్యంతోనే గ్రామాలలో సచివాలయాలు, విలేజ్ క్లినిక్‌లు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి సమర్థవంతమైన పాలనను సీయం జగన్ అంది స్తున్నారన్నారు. గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండటం వల న గర్భవతులు ఇతర అనారో గ్యాలతో బాధపడుతున్న వ్యాధి గ్రస్తులకు సరైన వైద్యం అందిస్తూ కాపడుతున్నామన్నారు. మహమ్మారి కరోనా సమయంలో చాలా మంది ప్రజలకు ఉత్తమైన సేవలు అం దించామని తెలిపారు. రా ష్ట్ర వ్యాప్తంగా సచివాలయల్లో పని చేస్తున్న ఏఎన్ ఎం లకు సిఎం జగన్ ఉద్యోగ భద్రత కల్పించా రన్నారు. ప్రభుత్వ ఉద్యోగు లుగా డిక్లేర్ చేసారన్నారు. మా కుటుంబాలలలో వెలుగు నింపిన సీయం జగ న్‌మోహన్‌రెడ్డికి రుణ పడి ఉం టామని.. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణ, లక్ష్మీనర సమ్మ, స్టాప్ నర్స్ భాగ్యరాణి, ఏఎన్ఎంలు నాగమ్మ, నాగే శ్వరి, సరస్వతి, అనిత, చంద్రకళ, మమత, విజయ, శ్రీ సునీత, లీలావతి, శ్రీలత, మమతాబాయి, శ్రీదేవి, పావని, రజనీ పుష్పలత, హిమగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నిషియన్ సావిత్రి, ఫార్మాసిస్ట్ రమణ, శ్రీ యూడిసి అరుణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సీయం చిత్రపటానికి పాలాభిషేకం

నాడు-నేడు పనులను ప్రారంభించిన ఎంఎల్ఎ

గుడిబండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో నాడు-నేడు పనులను ఎంఎల్ఎ తిప్పేస్వామి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడునేడు పనుల ద్వారా పాఠశాల, కళాశాలలకు అత్యధికంగా నిధులు కేటాయించి పాఠశాలల్లో వసతులు కల్పించి ఆకర్షణీయంగా తీర్చి దిద్ది పేద ప్రజలకు విద్యను చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి పాటుపడు తున్నారని ఆయనకు మనమంతా అండగా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు డియల్ యంజారేగౌడ్ మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా నాడు-నేడు పనుల ద్వారా ఎమ్మెల్యే తిప్పేస్వామి చొరవ తీసుకుని పాఠశాల లను అద్వితీయంగా తీర్చి దిద్ది పేద ప్రజల విద్యకు చొరవ తీసుకుం టున్నా రని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖ ర్; సర్పంచు జగదాంబ క్రిష్ణ ప్ప, లక్ష్మినారాయణ, రంగ స్వామి, సతీష్, ఎంపిపిలు రా మచంద్ర, యస్ ఎమ్సి చైర్మ న్ నాగప్ప, కళాశాల సిబ్బం ది, వైకాపా నాయకులు ఓబ న్న, పాండు, హులిరాజు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

రైతులకు తక్కువ ధరలో ఎరువులు, విత్తనాలు పంపిణీ

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రైతులకు తక్కువ ధరలో ఎరువులు, విత్తనాలు పురుగుల మం దులు లభ్యమయ్యే విధంగా శింగనమల మండల రైతు ఉత్పత్తి దారుల కంపెనీ కృషి చేస్తోందని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శింగనమల రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ప్రథమ వార్షికోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంస్థ తరుపున ఎస్ఎఫ్ఏసి సంస్థ ఇంప్లిమెంట్ చేయడం జరిగిందని, అలాగే జిటి భారత్‌ఎల్ఎలిపి సంస్థ వారు ప్రమోట్ చేయడం జరుగుతుందన్నారు. దీని యొక్కముఖ్య ఉద్దేశ్యం 10వేలు రైతు ఉత్పత్తి కంపెనీలు ఏర్పాటు చేయడం, ఇందు వల్ల రైతులకు తక్కువ రేటుకు అన్ని రకాల సేవలు అందే విధంగా చూడటం, శింగనమల మండల కేంద్రంలో 2021 4వ నెలలో ఈ కంపెనీని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కంపెనీ ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

రైతులకు అవగాహన కల్పించడం : ఏఓ చిన్నమ్మ ఇదే కార్యక్రమంలోపాల్గొన్న ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ ఉద్యాన శాఖ వారి సహకారంతో అవసరమైన యంత్రాలను తెప్పించుకుని వారికి సరైన అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అలాగే రైతులు త్వరితగతిన పిఎం కిసాన్, ఈ క్రాప్ బుకింగ్‌లు పూర్తి చేయించ ుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల కార్పోరేషన్‌డైరెక్టర్ లక్ష్మినరసయ్య, సలకం చెరువు గ్రామ సర్పంచు ఆదినారాయణ, శింగనమల వైస్ సర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నగేష్, ఎన్‌వి. నారాయణ, చెన్నకేశవులు, డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, సందీప్‌కుమార్, బజ్జనా యక్, భాస్కర్‌రెడ్డి, దీప్లా నాయక్, పెద్దారెడ్డి, ఎల్ఆర్‌సి ఎరిస్వామి, శివసా యి ఆగ్రోటెక్ వారు రైతు ఉత్పత్తి దారులు కంపెనీ లిమిటెడ్ సిఇఒ మాధురి, అకౌంటెంట్ కృష్ణమోహన్, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఏఓ చిన్నమ్మ

పివికెకె ఐటిలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 16వ తేదిన ప్రముఖ రాంకో సిమెంట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ 2021, 2022 సంవత్సరంలలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్స్ట్రుమెంటేషన్ విభాగాలలో, 10వ తరగతిలో కూడా 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు ఈ నియామకాలకు అర్హులని, ఎంపికైన అభ్యర్థులను డిప్లమో ఇంజినీరింగ్‌ట్రెనీగా నియమిస్తారని, వార్షిక వేతనం 3 లక్షలు ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తిగల అభ్యర్థులు పివికెకె ఐటిలో ఉదయం 9 గంటలకు వారి సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు.

బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముష్టూరు అంజిబాబు

నియామక పత్రం అందుకుంటున్న ముష్టూరు అంజిబాబు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముష్టూరు అంజిబాబుని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నన్ను నియమించిన కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డికి బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానన్నారు.నీ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు అంకాల్‌రెడ్డి, అనంతపురం ఇన్‌చార్జ్ బ్రహ్మం, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి, మల్లారెడ్డి, కొలిమి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్టబాల్ క్రీడలో కాంస్యం సాధించిన భరత్ చంద్రకు అభినందనలు

అనంతపురం అర్బన్,

సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జపాన్‌లో నిర్వహించిన అంత ర్జాతీయ ఏషియన్ గేమ్స్ సాఫ్ట్ బాల్ క్రీడల్లో పాల్గొని కాంస్య పథ కం సాధించిన అనంతపురం జిల్లా క్రీడా కారుడు భరత్‌చంద్ర అనంత పుం ంపట్టణంలోని రావూస్ పాఠ శాలకు విచ్చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మా ధవరావు ఆయనను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారు ఢ్యాన్ని పెంచుతాయని, విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిం చాలన్నారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించే వారికి క్రీడా కోటా లో ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమలోరావూస్ పాఠశాల కరస్పాండెంట్ మాధవరావుతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భరత్ చంద్రను అభినందిస్తున్న దృశ్యం

జడ్పి చైర్మన్‌ను స